క్లుప్తంగా

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న నాయకులు

వలిగొండ : పొదుపు సంఘాల మహిళలకు వడ్డీ మాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి శనివారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో యాదమ్మ, ఎమ్మె లింగస్వామి, ఎడవల్లి శాంతికుమార్, భిక్షపతి, సత్యనారాయణ, రాజేశ్వరి, సుశీల, వనజ, పద్మ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా హర్షవర్ధన్‌రెడ్డిని గెలిపించాలి



ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ఆత్మకూరు(ఎం): కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి హర్షవర్ధన్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆత్మకూరు(ఎం), కూరెల్ల, పల్లెర్ల, కొరటికల్, కప్రాయపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల్లో ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో శనివారం ప్రచారం నిర్వహించారు. వారిలో రంగారెడ్డి ఎన్ఎస్‌యూఐ ప్రధాన కార్యదర్శి వినోద్‌చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి పలుసం మహేష్ గౌడ్, నాయకులు గడ్డం హరీష్, బొంగు హర్ష, నవీన్, రవి, గణేష్ ఉన్నారు.

విద్యార్థులు లక్ష్యసాధనకు కృషిచేయాలి



మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్

రాజాపేట : విద్యార్థులు తమ లక్ష్యసాధనకు కృషిచేయాలని శ్రీసరస్వతి కళాశాల ప్రిన్సిపాల్ సోమసాని సురేందర్ అన్నారు. శనివారం రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు గుర్రం పాండు, నాగేష్, రాజు, కృష్ణ, రవి, అనీల్, పుష్‌రాజ్ సింగ్, శ్రీను, కర్ణాకర్, ప్రశాంత్, రాజు, శ్రవణ్, లావణ్య పాల్గొన్నారు.

గ్రామదేవతలకు బోనాలు



బోనాలు తీసుకెళ్తున్న మహిళలు

రాజాపేట : మండలంలోని రేణికుంట గ్రామంలో శ్రీ కనకదుర్గామాత కల్యాణోత్సవంలో భాగంగా శనివారం మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా పసుపు, కుంకుమలు, గాజులు, నూతన వస్త్రాలు, వడిబియ్యాలు సమర్పించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ బూర్గు భాగ్యమ్మనర్సిరెడ్డి, ఎంపీటీసీ బొద్దుల మౌనికనాగేష్, ఉపసర్పంచ్ బూర్గు శేఖర్‌రెడ్డి, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

దుర్గామాతకు బోనాలు

వలిగొండ : మండలంలోని కంచెనపల్లిలో శ్రీ దుర్గామాత ఉత్సవాల సందర్భంగా మహిళలు గ్రామదేవతలకు శనివారం బోనాలు సమర్పించారు. అనంతరం దుర్గామాతకు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

వైభవంగా రథోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్‌లోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని తమ మొక్కులను చెల్లించుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు దారెడ్డి మంజుల వేణుగోపాల్‌రెడ్డి, కొంగరి కృష్ణ, రైతు సమన్వయ సమితి కన్వీనర్ దారెడ్డి మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ ఎం.బాలచంద్రంగౌడ్, రాజమల్లేశ్, నక్కల రాజిరెడ్డి, గంటీల మల్లయ్య, బీఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు కొండమడుగు రోషన్, దేవాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బుచ్చిరెడ్డి, ధర్మకర్తలు బాలయ్య, కారింగు శ్రీశైలం, భగవాన్, ధనుంజయ్య, పాండు, లింగస్వామి, మల్లేశ్, కుమార్, సంధ్య, రవి, అర్చకుడు నర్సింహమూర్తి, బాలయ్య పాల్గొన్నారు.

కొనసాగుతున్న సర్వే

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇంటింటి సర్వే శనివారం కొనసాగింది. అధికారులు 12బృందాలు ఏర్పడి పట్టణంలోని పలు వార్డుల్లో దరఖాస్తుదారుల ఇంటింటికి తిరిగి సర్వే చేపట్టారు.

చురుగ్గా 'ఇంటిగ్రేటెడ్' పనులు

- మోత్కూరులో రూ.2 కోట్లతో సమీకృత మార్కెట్ నిర్మాణం
- 48 దుకాణాలకు డిజైన్ చేసిన అధికారులు
- స్లాబ్ దశలో నిర్మాణ పనులు



నిర్మాణంలో ఉన్న సమీకృత మార్కెట్

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో పట్టణ ప్రజల సౌకర్యార్థం చేపట్టిన సమీకృత మార్కెట్ నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. మున్సిపల్ కేంద్రంలోని మోదుబావిగూడెం రోడ్డు వైపు ఉన్న అంగడిలో ఖాళీగా ఉన్న స్థలంలో ఇంటిగ్రేటెడ్, వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం చేపట్టారు. ఇందుకోసం రూ.2 కోట్ల నిధులు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. 2022 మేలో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ఈ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ పనులను జీఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ చేస్తోంది. ప్రస్తుతం గ్రౌండ్ ఫ్లోర్, స్లాబ్ లెవల్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. సమీకృత మార్కెట్ నిర్మాణంలో భాగంగా 48 దుకాణాలను నిర్మించడానికి అధికారులు డిజైన్ చేశారు. వీటిలో 26 కూరగాయల దుకాణాలు, 14 మాంసం, చికెన్, చేపల దుకాణాలు, 8పూలు, పండ్ల దుకాణాలు నిర్మిస్తున్నారు. ఆధునాతనమైన సదుపాయాలతో దుకాణాల సముదాయాన్ని ఒకే ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్నారు. ఈ ప్రాంగణంలో వాకింగ్, గ్రీనరీ, తాగునీరు, టాయిలెట్ సదుపాయం కల్పించనున్నారు. ప్రధానంగా ఈ నిర్మాణాలు పూర్తయితే ప్రధాన రోడ్డుకు ఇరువైపులా ఫుట్‌పాత్‌లపై విక్రయాలు తప్పి ట్రాఫిక్ సమస్యలు తొలగిపోనున్నాయి.

ట్రాఫిక్ సమస్య తీరనుంది



సమీకృత మార్కెట్ ఏర్పాటుతో పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీరనుంది. ఇప్పటికే పట్టణ కేంద్రంలో ప్రధాన రహదారి విస్తరణ పనులు చురుగ్గా సాగుతున్నా యి. చుట్టూ 4 మండలాలకు వ్యాపార, వాణిజ్య, విద్య, వైద్యం పరంగా మో త్కూరు కేంద్రంగా పనిచేస్తుంది. దీంతో ట్రాఫిక్ స మస్యతో పాటు వాహనాలకు పార్కింగ్ సమస్య తొలగనుంది.

– గజ్జి మల్లేషం

ఇబ్బందులు తొలగనున్నాయి



ఒకే ప్రాంగణంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌తో సరుకుల కొనుగోలు సులువు కానుంది. కూరగాయలు, మాంసం, పండ్లు దొరకడంతో మహిళలు ఎక్కువగా మార్కెట్‌కు వచ్చే అవకాశాలు ఉన్నాయి. వినియోగదారులకు త్వరగా అందుబాటులోకి వచ్చేలా అధికారులు చూడాలి.

– కప్పల వసంత

స్లాబ్ దశకు చేరుకున్నాయి



ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణానికి రూ.2 కోట్ల నిధులు మంజూరయ్యాయి. కాంట్రాక్టర్ టెండర్ ద్వారా పనులు చేస్తున్నారు. స్లాబ్ దశలో ని ర్మాణం పనులు జరుగుతున్నాయి. పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

– శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్

వైభవంగా శ్రీలక్ష్మీనర్సింహస్వామి కల్యాణం



కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కృష్ణారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



పూజల్లో పాల్గొన్న గూడూరు నారాయణరెడ్డి

భువనగిరి : మండలంలోని నమాత్‌పల్లి గ్రామంలో గల శ్రీపూర్ణగిరి దేవాలయం ఆవరణలో శ్రీ సుదర్శన లక్ష్మీనర్సింహస్వామి కల్యాణ మహోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవంలో ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్నదానం కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు అనిల్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఉన్నారు.

ముత్యాల తలంబ్రాలు సమర్పించిన గూడూరు

మండలంలోని నమాత్‌పల్లిలో గల శ్రీ సుదర్శన లక్ష్మీ నరసింహస్వామి వారి కల్యాణం శనివారం ఘనంగా నిర్వహించారు. కల్యాణంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి పాల్గొని స్వామి వారికి ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఆయన వెంట పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అలుగునూరి రమేష్, నాయకులు నాగు క్రాంతికుమార్, మట్ట బాలరాజు, రమేష్, కొత్త నవీన్ ఉన్నారు.

ఆలయంలో పూజలు

వలిగొండ : మండలంలోని మాందాపురంలో దాతలు సోలిపురం ప్రభాకర్ రెడ్డి, ప్రముఖ పారిశ్రామిక వేత్తలు సోలిపురం వెంకట్‌రెడ్డి, డాక్టర్ రంజిత్ రెడ్డి సహకారంతో నిర్మించిన శ్రీ పద్మావతి, గోదా సమేత శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం 15వ వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ సోలిపురం సాగర్ రెడ్డి, సోలిపురం ఉపేందర్ రెడ్డి, సోలిపురం భూపాల్ రెడ్డి, కుసంగి రాములు, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బొడ్రాయి పునఃప్రతిష్ఠ



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రామంలో శనివారం గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో బొడ్రాయి పునఃప్రతిష్ఠ చేశారు. ముందుగా దిష్టి కుంభం, పూర్ణాహుతి కలశాలతో బొడ్రాయి వేదిక, యాగశాల ప్రదక్షిణ నిర్వహించారు. అనంతరం మంత్రోచ్చారణల నడుమ గ్రామస్తులు బొడ్రాయిని ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, గ్రామానికి చెందిన ఫిర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మరిపల్లి యాదయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ కె.యాకూబ్‌రెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ టి.మేఘారెడ్డి, మాజీ సర్పంచ్ అంతటి నర్సయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, గ్రామ ప్రముఖులు సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు రాంపాక నాగయ్య, బిల్డర్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గోరుపల్లి సంతోష్‌రెడ్డి, బొడిగె వీరయ్య, నర్సింహారెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంధత్వ నిర్మూలనే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం



రామన్నపేట : కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ

రామన్నపేట : అంధత్వ నిర్మూలనే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని బాచుప్పల సర్పంచ్ బొక్క కృష్ణవేణి పురుషోత్తంరెడ్డి, సూరారం ఎంపీటీసీ దోమల సతీష్‌యాదవ్ అన్నారు. శనివారం మండలంలోని బాచుప్పలలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని వారు ప్రారంభించి పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొబ్బల శిల్ప, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, వార్డుసభ్యులు ఎల్లయ్య, యాదయ్య, లక్ష్మమ్మ, సత్తయ్య, గోరయ్య, వైద్యాధికారి అశ్వినికుమార్, క్యాంప్ అధికారి చందశ్వని తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : మండలంలోని అనంతారం గ్రామంలో శనివారం కంటి వెలుగు శిబిరాన్ని గ్రామ సర్పంచ్ మల్లికార్జున్ ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ కాంచన సుగుణ, సురేష్, సాయి, ప్రసన్న ఉన్నారు.

ఆత్మకూరు(ఎం): కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ గనగాని మాధవి కోరారు. శనివారం మండలంలోని పోతిరెడ్డిపల్లిలో కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి విలియం కేరి, ఉప సర్పంచ్ ఎర్ర శోభ, పంచాయతీ కార్యదర్శి గందమల్ల హరీష్, హెల్త్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, ఏఎన్ఎం, ఆశ కార్యకర్త పాల్గొన్నారు.

మోత్కూరు : కంటి వెలుగు శిబిరాలు పేదల పాలిట వరమని పొడిచేడు గ్రామసర్పంచ్ పేలపూడి మధు అన్నారు. శనివారం మండలంలోని పొడిచేడు గ్రామంలో 2వ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో డాక్టర్ హేమంత్‌కుమార్, నాయకులు కాసోజు శంకరమ్మ, ఏఎన్ఎంలు, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భువనగిరి : ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోని ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి, ఇన్నర్ వీల్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళల కోసం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మహిళల కోసం ప్రత్యేకంగా వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందించదగ్గ విషయమన్నారు. అలాగే బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి ఉచిత వైద్యశిబిరాన్ని సందర్శించారు. కార్యక్రమంలో బందారు జయశ్రీ, శ్రీనివాస్‌రావు, డాక్టర్లు అశ్లేష్, చావా రాజ్‌కుమార్, మల్లారెడ్డి, తదితరులు ఉన్నారు.

ఎంపీ బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం



యాదగిరిగుట్ట పోలీస్‌స్టేషన్‌లో బండి సంజయ్‌పై ఫిర్యాదు చేస్తున్న నాయకులు



ఆలేరులో బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ మహిళలు



రాజాపేటలో..

యాదగిరిగుట్ట : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా పట్టణంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను బీఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమేందర్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీఆర్ఎస్‌ను ఎదుర్కోలేక కవితపై ఈడీ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. అంతకు ముందు ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, యూత్ అధ్యక్షుడు ముక్కెర్ల సతీష్, నాయకులు కొన్యాల నర్సింహారెడ్డి, క్రాంతికుమార్, క్లెం స్వాతి, వాసు, రాజేష్, తదితరులున్నారు.

రాజాపేట : ఎంపీ కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను శనివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా స్థానిక గాంధీసెంటర్‌లో నాయకులు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, పార్టీ అధ్యక్షుడు రాజిరెడ్డి, ఎంపీపీ బాలమణి, నాయకులు భాస్కర్‌గౌడ్, తిరుమలేష్, జశ్వంత్, మాడిశెట్టి సత్యనారాయణ, బాలనర్సయ్య, సంతోష్‌గౌడ్, స్వామి, వెంకటేశ్వర్‌రెడి పాల్గొన్నారు.

బండి సంజయ్‌పై కేసు నమోదు చేయాలి

మోత్కూరు : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మున్సిపల్ కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రి, వైస్ ఎంపీపీ బుషిపాక లక్ష్మి, పార్టీ మండల అధ్యక్షులు పొన్నబోయిన రమేష్, ప్రభాకర్‌రెడ్డి, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ మెంబర్ దాసరి తిరుమలేష్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గోరుపల్లి సంతోష్‌రెడ్డి, పట్టణ, మండల మహిళా అధ్యక్షురాలు కట్ట ఇంద్రజ్యోతి, మల్లం అనిత, నాయకులు శైలజ, కౌన్సిలర్లు విజయ, రజిత, కుమారస్వామి, కోఆప్షన్ సభ్యులు సాయిని సుల్తానా, మేఘారెడ్డి, అనురాధ పాల్గొన్నారు.

బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి

సంస్థాన్ నారాయణపురం : ఎమ్మెల్సీ కవితకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ క్షమాపణ చెప్పాలని ఎంపీపీ గుత్తా ఉమాదేవి శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నోటిని అదుపులో పెట్టుకోకపోతే తగ్గిన బుద్ధిచెబుతారని హెచ్చరించారు.

తుర్కపల్లి : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం దహనం చేశారు. అనంతరం పలవురు నాయకులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ భుక్యా సుశీలరవీందర్ నాయక్, పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, వైస్ చైర్మన్ కొంద్ర ముత్యాలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఎమ్మెల్సీ కవితకు క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో బండి సంజయ్ కవితపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఆయన ఫ్లెక్సీ దహనం చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అమరేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పరమేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ కమిటీ అధ్యక్షుడు కిరణ్‌కుమార్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : ఎమ్మెల్సీ కవితపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం పట్టణంలోని జాతీయ రహదారిపై బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు రాస్తారోకో చేశారు. అనంతరం బండి సంజయ్ ఫ్లెక్సీని దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, గిర్కటి నిరంజన్, మున్సిపల్, సింగిల్‌విండో చైర్మన్‌లు వెన్‌రెడ్డి రాజు, చింతల దామోదర్‌రెడ్డి, నాయకులు పాశం సంజయ్‌బాబు, ముప్పిడి శ్రీనివాస్, చిన్నం బాలరాజు, మాధవరెడ్డి, వెంకటేష్ ఉన్నారు.

ఆలేరురూరల్ : ఎమ్మెల్సీ కవితపై బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ శనివారం ఆలేరు పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ మహిళా పట్టణ అధ్యక్షురాలు సీస మహేశ్వరీ ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టి బొమ్మ దహనం చేశారు. అనంతరం బండి సంజయ్‌పై కేసు నమోదు చేయాలని ఆలేరు ఎస్సై ఇద్రీస్‌అలీకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేషం, బేతి రాములు, అడెపు బాలస్వామి, కుండె సంపత్, శంకరయ్య, కందుల శ్రీకాంత్, మొరిగాడి ఇందర, కోఆప్షన్ మెంబర్ బింగి లత, పీఏసీఎస్ చైర్మన్ చింతకింది చంద్రకళ, మొరిగాడి సుజాత, రేణుక, సువర్ణ, మల్లమ్మ, వెంకటేష్, ఎల్లేష్, నాగరాజు, మహేందర్, శ్రవణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో..



మోత్కూరులో..



తుర్కపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పాఠశాలల్లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

భువనగిరి : పట్టణంలోని కృష్ణవేణి పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ డాక్టర్ రఘువెంకటసురేష్‌కుమార్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలోని లిటిల్‌ఫ్లవర్ స్కూల్‌లో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ లింగస్వామి, ఉపాధ్యాయులు కళావతి, రజిత, ధనలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండలంలోని కూరెళ్ల జెడ్పీ పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనువాసరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని పహిల్వాన్ పురం జెడ్పీ పాఠశాల, పొద్దుటూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, మండల కేంద్రంలోని గాయత్రి పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం పహిల్వాన్ పురం పాఠశాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తొటం నరహరి, పాలకుర్ల వెంకటేశం, హెచ్ఎం స్వామి, ఉపాధ్యాయులు బాలశంకర్, రవీందర్‌రెడ్డి, శీనయ్య ఆనంద్, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని నెమిల ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని గుజ్జ ప్రభుత్వ పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పబ్బు దేవేందర్, శివరంజని, లింగస్వామి, మాధవి, విద్యార్థులు పాల్గొన్నారు.



బీబీనగర్ : చిన్నరావులపల్లిలో..

బీబీనగర్ : మండలంలోని చిన్నరావులపల్లి, అన్నంపట్ల గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో శనివారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఆల్వా భాస్కర్‌రెడ్డి, లింగారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని ఇంద్రపాలనగరం చైతన్య విద్యాలయంలో శనివారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం కనకాచారి, ఉపాధ్యాయులు ఎండీ తాజుద్దిన్‌బాబా, బి.ప్రశాంతి, భూమిక, వరలక్ష్మి, భార్గవి, మమత పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని సాయిచైతన్య హైస్కూల్‌లో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బి.రవీందర్‌రెడి, ప్రిన్సిపాల్ బి.కవిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం) : కూరెళ్ల పాఠశాలలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

బొమ్మలరామారం : మండలంలోని జలాల్‌పూర్ జెడ్పీ పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం పెండెం నాగార్జున, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని బ్రాహ్మణపల్లి అంగన్‌వాడీ- 2 కేంద్రంలో శనివారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ మహేశ్వరి, ఏఎన్ఎం పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని సుద్దాల ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రవణ్‌కుమార్, ఎస్ఎంసీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, ఉపాధ్యాయులు రవీందర్, జనార్దన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, అమరేందర్, ప్రసన్న, ఉమారాణి, బసవలింగం పాల్గొన్నారు.



గుండాల : సుద్దాల ఉన్నత పాఠశాలలో ..



వలిగొండ : గాయత్రి పాఠశాలలో..

సంక్షిప్త సమాచారం

రేపు బస్‌పాస్ మేళా

రామన్నపేట : మండల కేంద్రంలోని బస్టాండ్‌లో యాదగిరిగుట్ట డిపో ఆధ్వర్యంలో ఈనెల 13న దివ్యాంగులకు బస్‌పాస్ మేళా నిర్వహించనున్నట్లు అధికారులు శనివారం తెలిపారు. దివ్యాంగులు సదరం సర్టిఫికెట్, ఆధార్ జిరాక్స్, ఫొటోతో పాటు రూ.50లు తీసుకొనిరావాలని తెలిపారు.

వాటర్ బాటిళ్ల పంపిణీ

గుండాల : మండలంలోని అనంతారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు శనివారం దివీస్ ల్యాబొరేటరీ ఆధ్వర్యంలో స్టీల్ వాటర్ బాటిళ్లను సర్పంచ్ తుమ్మ డెన్నిస్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సోమనర్సయ్య, పాఠశాల హెచ్ఎం రామనర్సయ్య, ఏఎన్ఎం ఉన్నారు.

పనులు నిలిపివేయాలని వినతి

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని 17, 18వ వార్డుల పరిధిలో ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్ పనులు నిలిపివేయాలని కోరుతూ కాలనీవాసులు శనివారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజుకు వినతిపత్రం అందజేశారు. వారిలో కౌన్సిలర్లు గోపగోని లక్ష్మణ్, కామిశెట్టి శైలజభాస్కర్, కాలనీవాసులు తడక చంద్రకిరణ్, బీమిడి రాంరెడి ఉన్నారు.

13న సీపీఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశం

చౌటుప్పల్ : పట్టణంలో ఈనెల 13న సీపీఎం పార్టీ జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు సీపీఎం మండల కమిటీ కార్యదర్శి గంగదేవి సైదులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

చదువుతో మహిళలకు మరింత గుర్తింపు

చౌటుప్పల్ : చదువుతో మహిళలకు మరింత గుర్తింపు లభిస్తుందని సామాజిక కార్యకర్త పీఏ.దేవి అన్నారు. శనివారం పట్టణంలోని చందన స్కూల్‌లో నిర్వహించిన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయినులు, పలు కళాశాలల మెరిట్ విద్యార్థినులను సత్కరించారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అవ్వారి రామేశ్వరి, కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, బత్తుల జయమ్మ, స్వప్న, నర్మద, పద్మ, గీత, రేణుక, అర్చన, ఉన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

బీబీనగర్ : మండలంలోని వెంకిర్యాల గ్రామంలో పునర్నిర్మాణం చేపడుతున్న శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయానికి హైదరాబాద్‌కు చెందిన బోలిశెట్టి ఇందిరా శ్రీనివాస్ రూ.లక్ష వెయ్యి116 విరాళం శనివారం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లక్ష్మీపద్మావతి, ధర్మకర్తలు సోము రమేష్, అశోక్‌కుమార్, రాజేశ్వర్, పాల్గొన్నారు.

మహిళా రక్షణలో విఫలం

యాదగిరిగుట్ట రూరల్: రాష్ట్రంలో మహిళలకు రక్షణ కల్పించడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని వైఎస్ఆర్‌టీపీ మండల అధ్యక్షుడు తోటకూరి రవి ఆరోపించారు. వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అరెస్టును ఖండిస్తూ శనివారం మండలంలోని చొల్లేరులో మహిళలతో మౌన ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో అమ్మక్క, కమలమ్మ, ఎట్టమ్మ, అరుణ పాల్గొన్నారు.

చెన్నకేశవరెడ్డిని గెలిపించాలి

చౌటుప్పల్ : హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డిని గెలిపించాలని కోరుతూ పీఆర్‌టీయూ(టీఎస్) ఆధ్వర్యంలో పట్టణంలో శనివారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమలాకర్‌రావు, నాయకులు మోటె సత్తయ్య, మాధవరెడ్డి, ఉపేందర్, నిరంజన్‌రెడ్డి, నర్సింహారెడ్డి ఉన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డికి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆర్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కావలి అశోక్‌కుమార్, ప్రధానకార్యదర్శి కటకం రమేష్‌లు కోరారు. శనివారం మండల పరిధిలో చెన్నకేశవరెడ్డికి మద్దతుగా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పురుషోత్తంచారి, ప్రతినిధులు కిరణ్‌జ్యోతి, రమేష్, రాఘవేందర్ ఉన్నారు.